# Job chart of Community Mobilization Officer

## 1. ఆర్.టి.ఇ.

- విద్యా హక్కు చట్టం - 2009 పై జిల్లాలో విస్తృత ప్రచారం కల్పించుట.
- విద్యా హక్కు చట్టంపై ప్రజా ప్రతినిధులకు అవగాహన మరియు చైతన్య కార్యక్రమాలు నిర్వహించుట.
- విద్యాహక్కు చట్టం అమలులో ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్తకు సహకరించుట.
- RTEకి సంబంధించిన ఫిర్యాదులను కమిటీతో సంప్రదించి పరిష్కరించుట.

## 2. SMCల ఏర్పాటు

- SMCల ఏర్పాటు వివరాల సేకరణ మరియు నిక్షిప్తం చేయడం.
- పాఠశాలల సమగ్రాభివృద్ధికి ప్రజల, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం పెంచుటకు సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహించుట.
- యస్.యం.సి. చైర్మన్ మరియు సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుట.
- పాఠశాలల అభివృద్ధికి ప్రజల నుండి విరాళాలు సేకరించుట.
- Enrolment Drive నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయుట.
- అన్ని పాఠశాలల్లో ప్రతి నెల SMC సమావేశాల ఏర్పాటు - కనీసం 5 సమావేశాలకు హాజరగుట.

## 3. యూనిఫామ్‌లు

- యూనిఫాంలు పొందుటకు అర్హులైన పిల్లలను పాఠశాల వారీగా MEO సహకారంతో గుర్తించి, సమాచారాన్ని సేకరించుట.
- ప్రభుత్వంవారు విద్యార్థులకు ఉచితంగా అందజేసే యూనిఫాంలు బాల,బాలికలందరికి అందేటట్లు చూచుటకు ప్రాజెక్టు అధికారికి సహకరించుట.

## 4. సమాచార హక్కుచట్టం - 2005

- ❖ సమాచార హక్కుచట్టం 2005పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట.
- ❖ సమాచారహక్కు చట్టం ప్రకారం వచ్చు అర్జీలకు సమాచారాన్ని అందజేయుట మరియు రాష్ట్ర కార్యాలయానికి త్రైమాసిక నివేదికలు పంపుట.

## 5. పిల్లల హక్కులు (Child Rights)

- ❖ పిల్లల హక్కుల పరిరక్షణపై సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహించుట.
- ❖ బాలల హక్కుల వారోత్సవములు నిర్వహించుట.
- ❖ Domestic Child Labour, Bounded Labour, Child Labour నిర్మూలన చైతన్య కార్యక్రమాలు నిర్వహించుట
- ❖ బడిబయట పిల్లలు గల ప్రాంతాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి, వారినందరిని బడులలో చేరునట్లు చూచుట.

## 6. ఇతరములు

- ❖ జిల్లా వార్షిక ప్రణాళిక తయారీలో ప్రాజెక్టు అధికారికి సహకరించడం.
- ❖ ప్రతి నెల 30వ తేదీలోగా రాబోయే నెల (తాత్కాలిక పర్యటనా కార్యక్రమం) tentative tour programme జిల్లా ప్రాజెక్టు అధికారికి సమర్పించి ఆమోదము పొందాలి.
- ❖ ప్రతి నెల 5వ తేదీలోగా టూర్ డైరీని ప్రాజెక్టు అధికారికి సమర్పించడం.
- ❖ పాఠశాల, మున్సిపల్, మండల యాజమాన్య కమిటీల వివరాలు సేకరించి నిర్వహించడం.
- ❖ అభ్యసనాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయడం.

## 7. మొబలైజేషన్

- ❖ బడిబయట పిల్లలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహించి పిల్లలను బడిలో చేర్పించుట.
- ❖ బడిబాట కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, సమాజాన్ని చైతన్యవంతం చేయుట.

❖ బడిబయట బాల,బాలికలు పాఠశాలల్లో నమోదు అయి వారు చదువు కొనసాగించుటకు సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహించుట.

❖ బడిబయటి పిల్లల తల్లిదండ్రులు మరియు పాఠశాలలకు తరచుగా గైరుహాజరగు పిల్లల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి, వారి పిల్లలను బడిలో చేర్పించుట.

## 8. మీడియా

❖ రాజీవ్ విద్యా మిషన్ (సర్వశిక్షా అభియాన్) కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు దిన పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించుట.

❖ పత్రికా ప్రకటనలు ఇచ్చుట, ప్రతినెల వార్తలకు రిజాయండర్‌లు ఇచ్చుట.

❖ మండల / జిల్లాస్థాయిలలో SSA నిర్వహించు కార్యక్రమాలను డాక్యుమెంట్ చేసి భద్రపరచడం.

❖ పత్రికలలో వచ్చిన వార్తా క్లిప్పింగ్స్‌ను కత్తిరించి, రోజు వారీగా అమర్చి, డాక్యుమెంట్ చేయాలి.

❖ Press tours, Press meets నిర్వహించడంలో ప్రాజెక్టు అధికారికి సహకరించాలి.

❖ ప్రతి మండలంలో కూడా పైన చెప్పిన కార్యక్రమాల నిర్వహణ, అమలు పరిశీలించాలి.